# ఆలోచించవలసిన అంశములు

* ఎప్పుడైనా కనెక్షన్ (సంబంధం) గట్టిగా లేకపోతే లైటు వెలగదు, అందుకే పరమాత్మ తో నీ సంబంధం ధృడంగా ఉండాలి.

* నువ్వు ఎవరికైనా, ఏదైనా ఇస్తే అది ప్రాకృతికం, అందువలన అందులో మూడు గుణాలూ ఉంటాయి, కానీ అదే ముందుపరమాత్మ కి సమర్పించి, ఆయన ద్వారా ఎవరికైనా ఇస్తే అది ప్రసాదం అవుతుంది. అప్పుడు అందులో ప్రతికూలత(Negativity) ఉండదు. అందువల్ల నీ యొక్క అన్ని సంబంధాలు, ఆలోచనలు, చర్యలు, కమ్యూనికేషన్లు.. పరమాత్మ ద్వారా ఇచ్చి పుచ్చుకోవడం జరగాలి.

* ప్రతికూలమైన ఆలోచనలు ఇతరులకు నష్టం కలగచేసేకన్నా ముందుగా, నీ మనస్సునే పాడుచేస్తాయి, ఆ మరక ఎన్నో జన్మలపాటు ఉంటుంది. అందుచేత ప్రతికూలమైన ఆలోచనలను గుర్తించి, వాటిని తొలగించడానికి స్వామి సహాయం కోరుకోవాలి.

* మరొక జీవునితో ఒక వివాదం/ సంఘర్షణ ఏర్పడి అది పరిష్కారం కాకపోతే, అది ఈ జన్మలోనేకాదు, ఆ సంస్కారం తరువాత జన్మలలో కూడా కొనసాగుతుంది. నువ్వు వారిని లేదా ఆ విషయాన్ని వదిలివేసినా, వారి ఆలోచనలలోని ప్రతికూల శక్తి (నెగెటివ్ ఎనర్జీ), నీలోని సంస్కారాన్ని రగిలిస్తుంది. అందువల్ల నీవు స్వామి సహాయంతో ఆ సమస్యని వీలైనంత తొందరగా పరిష్కారించుకోవడం అవసరం. మనస్పూర్తిగా సమస్య పరిష్కారానికి ప్రార్ధించాలి. ఏ ఇతర జీవి అయినా పరమాత్మ శరీరం లో భాగమే కదా.

జీవుల/వ్యక్తుల మధ్య వారి వారి సంస్కారాలను బట్టే సంఘర్షణలు ఏర్పడతాయి. ఇతరులలోని సంస్కారాలని తొలగించడం మనకి సాధ్యం కాదు, అందువల్ల పరమాత్మ కటాక్షానికై ప్రార్ధించాలి.

* సమస్యలు ఆలోచనల వలన పుడతాయి, ఆలోచనలు సంస్కారాల వలన పుడతాయి,  అవి సరిచేయడానికి పరమాత్మ సహాయం అవసరం. అందువల్ల సమస్య పరిష్కారానికి  ప్రయత్నం చేసి, పరమాత్మ కి సానుకూల ఆలోచనలతో, మనస్పూర్తిగా, నిజాయితీ గా విన్నవించాలి(పరిస్థితులు లేదా వ్యక్తులకు సంబంధించిన సమస్యలైనా).

* నీ ఆనందం నీపై నా, నీకు పరమాత్మ తో గల సంబంధం పైనా ఆధారపడి ఉంటుంది. నువ్వు పరమాత్మ ఆనందం కోసం పనిచేస్తే(ఆయన అంతులేని ఆనందస్వరూపుడే అయినా), నువ్వు ఆనందంగా ఉంటావు. ఏ విషయానికైనా సంతోషంగా లేకపోతే పరమాత్మ కి విన్నవించు, కారణాన్ని అన్వేషించి, పరిష్కారానికి ఆయన్ని ప్రార్థించు.

* అందరూ..అంతా కూడా ఆయన ఆజ్ఞ ప్రకారమే నడుస్తోంది. ఎవరి Script వారికి ఇవ్వబడింది, ఒకరి Script నువ్వు రాయలేవు, అలాగే నీకు నచ్చినట్టు వారు నటించాలని ఆశించలేవు. అందువల్ల అసలైన దర్శకుని సహాయం తీసుకుంటే ఆయన నీకు ఏది ఉత్తమమో నిర్ణయించి సహాయం చేస్తాడు.

* జీవితం లో ప్రతి పనిలోనూ, ప్రతి అంశంలోనూ పరమాత్మ పాత్ర ఉన్నది, నీకు హక్కు లేదు అనే స్పృహ ఉండాలి. ఫలితాన్ని ఆశించకుండా, అహంకార, మమకారాలు లేకుండా కర్మ చేయాలి. అన్నింటికీ ఆయనే యజమాని అని గుర్తించాలి.

* అనుకూలమైన ఆలోచనల వేగం ప్రతికూలమైన ఆలోచనల వేగం కన్నా తక్కువ, ఆ ప్రతికూల ఆలోచనల వేగం తగ్గించడానికి అనుకూలమైన ఆలోచనల పెంచుకుని, వాటితో పరమాత్మ ని అనుసంధానం చేయాలి.

* మీ సౌకర్యానికి వ్యతిరేకంగా ఉన్న దేనినైనా భరిస్తే అది నీ మనస్సులో వ్యతిరేక సంస్కారాలను పెంచుతుంది, అవి వచ్చే జన్మలలో కూడా కొనసాగుతాయి.

అందువలన పరమాత్మ సహాయంతో విశ్లేషించుకొని పరిష్కరించుకొని ఎకౌంటు ఇప్పుడే ముగించాలి. సంస్కారాలు కొత్తగా శక్తిని పుంజుకోకుండా చేయాలి.

* ఆత్మలన్నీ సమానమే, సంస్కారాలు మాత్రం వేరువేరుగా ఉండవచ్చు, అన్నీ ఆయనకు చెందినవే. అందువలన అందరినీ, అంతటినీ గౌరవించి ప్రేమించాలి.

* కలియుగ ప్రభావం వలన రాజస తామస ప్రవృత్తులు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువలన వాటి ప్రభావం నుంచి రక్షించుకోవడానికి స్వామి సహాయం అవసరం.

* నువ్వు ఆయన బిడ్డవు అనే ఆలోచనే నీకు శక్తిని, నమ్మకాన్ని, బలాన్ని ఇస్తుంది. అందువలన ఎవరి పట్లా అసూయ చెందవలసిన అవసరం కానీ, దేనికీ భయపడాల్సిన అవసరం కానీ లేవు. నీకు ఏది ఉత్తమమైనదో ఆయనకు తెలుసు, నీకు అదే జరిగేటట్లు చేస్తాడు. ఆయన పట్ల పూర్తి విశ్వాసంతో ఉండాలి.

* మీ కుడి చేతికి, ఎడమచేతితో సంఘర్షణ కానీ పోటీ కానీ ఉండవు కదా, అవి ఒకదానితో ఒకటి సహకరించు కుంటాయి. అలాగే ఈ సృష్టి  అంతా ఆయన శరీరమే, అందువలన ఎవరితోనైనా దేనితోనైనా సంఘర్షణ లేదా పోటీ అనవసరం.

* ఆయన సొత్తు అయిన ఇతర జీవులు, ప్రకృతి, తో కలసి మంచిగా ఉంటే ఆయనకు ఆనందం. నీ అక్క/చెల్లి తో నువ్వు సఖ్యతగా ఉంటే అమ్మ కి ఆనందమే కదా. అందువలన అంతా ఆయన ఆస్తిగానే భావించి సంరక్షించుకోవాలి

* దేనిని అయినా సంరక్షించుకోవాలంటే ముందుగా శారీరకంగా, మానసికంగా నువ్వు శక్తి, ఆరోగ్యం కలిగి ఉండాలి. అది నువ్వు తిని, త్రాగి,చూచి, వినే వాటిని బట్టి ఆధారపడి ఉంటుంది. అందువలన సాధ్యమైనంత వరకూ సాత్విక ఆహారాన్ని తీసుకుంటూ, సాత్విక జీవనాన్ని అలవాటు చేసుకోవాలి.

* ఆ విధంగా నీ శక్తిని నిరంతరం పెంచుకునే ప్రయత్నం చేయాలి, అది స్వామికి ఆనందాన్ని ఇస్తుంది.

* ఎలాంటి  పరధ్యానమూ లేకుండా శాస్త్రాలు చెప్పిన ప్రకారం లక్ష్యంపైనే దృష్టి కలిగి ఉండాలి. ఏది సాధించడానికి అయినా, ఆయన కటాక్షమే ఎప్పుడూ అవసరం

* నువ్వు ఏదైనా మంచి పని చేయాలి అని నిర్ణయించుకున్నప్పుడు పరమాత్మకి విన్నవించి, ఇతరులకు కూడా తెలియజేయాలి. ఈ విధంగా చేయడం, నువ్వు అనుకున్నదానికి కట్టుబడి ఉండేలా చేస్తుంది, అంతేకాక నీ ప్రయత్నం లో సహాయపడుతుంది.

* పంచ మహా యజ్ఞాలు నిర్దేశింపబడ్డాయి. ఇవి భగవద్గీత, స్తోత్రాలు, వేద అధ్యయనం, చేయడం.., ఆహారం, నీరు మొదలైనవి పెద్దలకు అందించడం, తిరువారాధన చేయడం, పశుపక్ష్యాదుల పట్ల దయ కలిగి ఉండడం, తోటి మానవులకు సేవ చేయడం.. వంటివి.

* ఒక నిజమైన భక్తుడు పెద్ద పర్వతం వంటివాడు. పర్వతం కింద భాగంలో చిన్న చిన్న మొక్కలు గడ్డి పెరుగుతాయి, మధ్య భాగం మేఘాలను అడ్డుకుని వర్షం కురవడానికి ఉపయోగపడుతుంది, శిఖరం మాత్రం ఆకాశం వైపే చూస్తూ ఉంటుంది. అలాగే ఒక భక్తుడు తన కుటుంబానికి, సమాజానికి సేవ చేస్తూ తన దృష్టిని మాత్రం ఎప్పుడూ పరమాత్మ పైనే నిలుపుతాడు.

* ఈ జనన మరణాల ప్రయాణం పరమాత్మ దర్శకత్వంలోని ఒక పెద్ద  సీరియల్ వంటిది. ముందు జరిగినది ఏమిటో,  రేపు జరగబోయేది ఏమిటో మనకు తెలియదు. మన కర్మల అకౌంట్ వివరాలు మనకు తెలియవు. మనం జీవితంలో ఎవరితో ఎలా తారసపడతామో తెలియదు. అందువలన వాటి గురించి గాభరా పడడం అనవసరం, స్వామికి శరణాగతి చేస్తూ మన కర్మలు నిజాయతీగా చేసుకోవడం ఉత్తమం.

* మన శాస్త్రాలు 'వసుధైవ కుటుంబకం' గురించి చెప్తాయి. ఆయన సృష్టి అంతా ఒక కుటుంబం ఆయన యజమాని. అందువలన ఒకే కుటుంబం లో  ద్వేషానికి అనసూయకు తావు లేదు. ఎప్పుడు ఎవరికి ఏమి ఇవ్వాలో ఆయనకు పూర్తిగా తెలుసు, మన కర్మలు పూర్తి  నిబద్ధతతో నిర్వర్తించడమే మన పని.

* వేరు వేరు శరీరాల్లో ఉన్నప్పటికీ ఆత్మలన్నీ సమానమే, అవన్నీ వేరు వేరు కృత్రిమ ఆభరణాలలో పొదగబడిన విలువైన వజ్రాల లాంటివి. వాటి విధులు వేరైనా అన్నీ విలువైనవే. ప్రాముఖ్యత వజ్రానికి కానీ కృత్రిమ ఆభరణాలు కాదు కదా.

* మన చర్యలు, మన ఆలోచనలను బట్టే ఉంటాయి, కానీ మన చర్యలు, వెనుక ఉన్న ఆలోచనల గురించి తెలియకుండానే జరిగిపోతూ ఉంటాయి. మన చర్యల వెనక ఉన్న ఆలోచనల విశ్లేషణలో తప్పు వలన అసౌకర్యం ఏర్పడుతుంది. ఉదాహరణకు నీ కంపెనీకి నువ్వు ఎక్కువ సమయం వెచ్చిస్తున్నావని అందువలన ఆధ్యాత్మిక విధానాన్ని అవలంబించలేక పోతున్నాననీ భావిస్తే నిరాశ కలుగుతుంది, నిజానికి నువ్వు నీకు, నీ కుటుంబానికి అవసరమైన సంపాదన కోసం పని చేస్తున్నావు అది నీ బాధ్యత. నీ బాధ్యతను నీవు నిర్వర్తించడం కూడా పరమాత్మ నిర్దేశించినదే, అందువలన నిరాశ చెందవలసిన అవసరం లేదు.

* ఒకదాని తరువాత ఒకటిగా,  నెమ్మదిగా ఇంద్రియ నిగ్రహం సాధించడానికి అభ్యాసం చేయడం మంచిది, అలా చేస్తూ చేస్తూ ఉంటే కొంతకాలానికి ప్రకృతితో విడివడటం(detachment) జరగవచ్చు.